క్లుప్తంగా

మెగా రక్తదాన శిబిరానికి ఆహ్వానం



ఎమ్మెల్యే కేతిరెడ్డిని ఆహ్వానిస్తున్న చౌడేశ్వరీ దేవి సేవా సమితి సభ్యులు

ధర్మవరం అర్బన్: సత్యసాయిబాబా జయంతి సందర్భంగా ఈనెల 23వ తేదీన నిర్వహించే మెగా రక్తదాన శిబిరానికి రావాలని ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డిని శ్రీ చౌడేశ్వరీ దేవి సేవా సమితి సభ్యులు ఆహ్వానించారు. గురువారం ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డికి ఆయన నివాసంలో మెగా రక్తదాన శిబిరం పోస్టర్లను అందించారు. పట్టణంలోని పీఆర్‌టీ సర్కిల్‌లోని వైఎస్సార్ విగ్రహం వద్ద మెగా రక్తదాన శిబిరం నిర్వహిస్తామన్నారు. కార్యక్రమంలో చౌడేశ్వరీ దేవి సేవా సమితి సభ్యులు శ్రీరాములు, గుండా ఈశ్వరయ్య, కౌన్సిలర్ కేతా లోకేష్ తదితరులు పాల్గొన్నారు.

నీరు వృథా చేయొద్దు

ధర్మవరం: నీటి దీపావళిపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని మున్సిపల్ చైర్‌పర్సన్ కాచర్ల లక్ష్మి, వైస్ చైర్మన్ వేముల జయరామిరెడ్డి అన్నారు. పట్టణంలోని తిక్కస్వామినగర్‌లో ఉన్న మున్సిపాలిటీ నీటి శుద్ధి కేంద్రాన్ని గురువారం వారు పరిశీలించారు. కేంద్ర పట్టణాభివృద్ధి సంస్థ ఆదేశాలతో మెప్మా ఆధ్వర్యంలో నీటి దీపావళి కార్యక్రమాన్ని నిర్వహించారు. మహిళలు నీరు వృథా కాకుండా చూసుకోవాలన్నారు. ఫిల్టర్ల ద్వారా శుద్ధమైన నీటిని పట్టణంలో కుళాయిలకు సరఫరా చేసే విధానాన్ని వివరించారు. అనంతరం మెప్మా ఆర్‌పీలకు బ్యాగులు, వాటర్ బాటిళ్లు, గ్లాసులు కిట్లను పంపిణీ చేశారు.

విద్యుత్ సబ్ స్టేషన్ ఏర్పాటుకు చర్యలు



అధికారులతో కలిసి స్థలాన్ని పరిశీలిస్తున్న ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్‌రెడ్డి

పుట్టపర్తి అర్బన్: మండలంలోని జగరాజుపల్లి వద్ద విద్యుత్ సబ్ స్టేషన్ ఏర్పాటు చేయనున్నట్లు ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్‌రెడ్డి పేర్కొన్నారు. గురువారం గ్రామ సమీపంలోని భూమిని పరిశీలించారు. సదరు భూమికి రస్తా సమస్య ఉండటంతో గ్రామస్తులతో మాట్లాడి ఒప్పించారు. ఇందుకోసం సర్వే నంబర్ 143-1లో ఎకరా భూమిని కేటాయించారు. సుమారు రూ.4 కోట్లతో విద్యుత్ సబ్ స్టేషన్ ఏర్పాటు చేయనున్నట్లు వెల్లడించారు. త్వరగా పనులు పూర్తి చేయాలని తహసీల్దార్ నవీన్‌కుమార్‌ను ఆదేశించారు. కార్యక్రమంలో ఎంపీపీ ఏవీ రమణారెడ్డి, జెడ్పీటీసీ సభ్యురాలు లక్ష్మీ నరసమ్మ, జేసీఎస్ కన్వీనర్ మల్లికార్జున, నాయకులు మల్లిరెడ్డి, రామమోహన్‌రెడ్డి, శ్రీనివాసరెడ్డి, మోహన్‌రెడ్డి, పాల్గొన్నారు.

ఆలయానికి రూ.లక్ష విరాళం



ఎమ్మెల్యే డాక్టర్ సిద్దారెడ్డిని సత్కరిస్తున్న ఆలయ కమిటీ సభ్యులు

తనకల్లు: మండల పరిధిలోని ఎర్రబల్లి ఓసూరమ్మ దేవి ఆలయాభివృద్ధికి ఎమ్మెల్యే డాక్టర్ పీవీ సిద్దారెడ్డి రూ.లక్ష విరాళాన్ని అందజేశారు. గురువారం ఓసూరమ్మ దేవి ఆలయంలో విగ్రహ ప్రతిష్ఠను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే డాక్టర్ సిద్దారెడ్డి ముఖ్య అతిథిగా విచ్చేసి, పూజలు చేయించారు. ఆలయానికి విరాళం అందజేసిన ఎమ్మెల్యేను దుశ్శాలువాతో సత్కరించారు. పార్టీ మండల కన్వీనర్ మధుసూదన్‌రెడ్డి, ఎంపీటీసీ శ్రీనివాసులు, నాయకులు శ్రీనివాసులనాయుడు, అమూల్యనాథ్ రెడ్డి, శివశంకర్ పాల్గొన్నారు.

కదిరి అర్బన్: మండల పరిధిలోని కదిరి కుంట్లపల్లిలో గురువారం మారెమ్మ గుడి ప్రారంభోత్సవంలో ఎమ్మెల్యే డా.పీవీ సిద్దారెడ్డి పాల్గొన్నారు. అమ్మవారికి ప్రత్యేక పూజలు చేయించి, ఆలయానికి రూ.10 వేల విరాళం అందజేశారు. కార్యక్రమంలో ఎంపీపీ అమరనాథ్‌రెడ్డి, సర్పంచ్ రజనీష్‌రెడ్డి, వైస్ ఎంపీపీ అనంద్ నాయక్, ఎంపీటీసీ కుమార్‌రెడ్డి పాల్గొన్నారు.

లోక్ అదాలత్‌పై అవగాహన



మాట్లాడుతున్న జడ్జి పి.మీనాక్షి

కదిరి టౌన్: పట్టణంలోని ఎన్జీఓ హోంలో గురువారం జాతీయ న్యాయ సేవ దినోత్సవాన్ని పురస్కరించుకుని మండల న్యాయ సేవ అధికార సంస్థ ఆధ్వర్యంలో న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి పి.మీనాక్షి సుందరి, న్యాయవాదుల సంఘం అధ్యక్షుడు లోకేశ్వర్‌రెడ్డి పాల్గొన్నారు.

ధర్మవరం అర్బన్: చట్ట పరిధిలో ప్రతి ఒక్కరూ నడుచుకోవాలని సీనియర్ సివిల్ జడ్జి గీతా వాణి తెలిపారు. జాతీయ న్యాయ సేవ దినోత్సవాన్ని పురస్కరించుకుని ఉచిత న్యాయ సేవలు, లోక్ అదాలత్‌పై అవగాహన కల్పించారు.

వైఎస్ జగన్‌తోనే సంక్షేమ పాలన



పుట్టపర్తి మండలం జగరాజుపల్లి సచివాలయంలో పథకాల బోర్డును ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్‌రెడ్డి



కదిరి టౌన్: ప్రజాప్రతినిధులతో కలిసి పథకాల బోర్డును ఆవిష్కరించిన ఎమ్మెల్యే డాక్టర్ పీవీ సిద్దారెడ్డి

కదిరి టౌన్: కదిరి మున్సిపాలిటీ పరిధిలోని కుటాగుళ్ల సచివాలయం 1వ వార్డులో వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమాన్ని ఎమ్మెల్యే డాక్టర్ పీవీ సిద్దారెడ్డి గురువారం ప్రారంభించారు. తొలుత సచివాలయంలో ఏర్పాటు చేసిన సంక్షేమ పథకాల బోర్డును ఆవిష్కరించి, చెరువు కట్టపై వైఎస్సార్‌సీపీ జెండాను ఆవిష్కరించారు. అనంతరం సచివాలయ సిబ్బంది, కన్వీనర్లు, వలంటీర్లు, గృహసారథులతో వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమంపై సమావేశం నిర్వహించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ.. నాయకులు, కార్యకర్తలు ఇంటింటికీ తిరుగుతూ సంక్షేమ పాలనను వివరించాలన్నారు. కుటుంబాలకు చేకూరిన లబ్ధి వివరిస్తూ వారి మద్దతు నమోదు చేసుకోవాలన్నారు. ఏపీకి జగన్‌మోహన్‌రెడ్డి అవసరాన్ని, ఆవశ్యకతను వివరించాలని సూచించారు. ప్రభుత్వం అందించిన కరపత్రాలను కుటుంబ సభ్యులకు అందజేసి అందులో ఉన్న అంశాలను చదివి వినిపించాలన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ శ్రీహరిబాబు, వార్డు కౌన్సిలర్లు, వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ధర్మవరం అర్బన్: పట్టణంలోని 1వ వార్డు గూడ్‌షెడ్ కొట్టాల సచివాలయం వద్ద వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమం నిర్వహించారు. వార్డులో చేసిన అభివృద్ధి పనులను వివరిస్తూ బోర్డును ఆవిష్కరించారు. వైఎస్సార్‌సీపీ జెండాను ఎగురవేసి ఇంటింటా తిరుగుతూ ప్రజలకు జగన్ పాలనపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ కాచర్ల లక్ష్మి, వైస్ చైర్మన్ వేముల జయరామిరెడ్డి, చాంద్‌బాషా, సచివాలయాల కన్వీనర్ మాసపల్లి సాయికుమార్, వైఎస్సార్‌సీపీ పట్టణ అధ్యక్షులు నీలూరి ప్రకాష్, బాలిరెడ్డి, వార్డు ఇన్‌చార్జ్ చెలిమి పెద్దన్న, మున్సిపల్ కమిషనర్ బండి శేషన్న, కౌన్సిలర్లు కేతా లోకేష్, యల్లయ్య, కో-ఆప్షన్ సభ్యులు ఖరీమ్, బూశెట్టి రామకృష్ణ, వైఎస్సార్‌సీపీ నాయకులు ఎస్పీ బాషా, రాయపాటి రామకృష్ణ, సుబహాన్, తోపుదుర్తి వెంకట్రాముడు పాల్గొన్నారు.

బత్తలపల్లి: బత్తలపల్లి-1 సచివాలయంలో వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. సచివాలయం పరిధిలో వివిధ పథకాల కింద లబ్ధి పొందిన వారి జాబితాలతో పోస్టర్‌ను ప్రారంభించారు. కార్యక్రమంలో ఎంపీపీ బగ్గిరి త్రివేణి, జెడ్పీటీసీ కోటి సుధ, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ మాదిరెడ్డి జయరామిరెడ్డి, ఎంపీడీఓ సాయిమనోహర్, కార్యదర్శి నారాయణస్వామి, వైస్ ఎంపీపీలు సాకే పార్వతి, గజ్జెల వెంగళరెడ్డి, కోఆప్షన్ మెంబర్ కరీంసాబ్, సింగిల్‌విండో డైరెక్టర్ ఈడిగ కాశప్ప, సచివాలయాల మండల కన్వీనర్ రాంభూపాల్‌రెడ్డి, మాజీ మండల కన్వీనర్ బగ్గిరి బయపరెడ్డి, రైతు విభాగం రాష్ట్ర కార్యవర్గసభ్యులు కమతం ఈశ్వరయ్య, ముష్టూరు నరసింహారెడ్డి, వెంకటరంగారెడ్డి, ప్రసాద్‌రెడ్డి, వెంకటరెడ్డి రాజవీరారెడ్డి పాల్గొన్నారు.

పుట్టపర్తి రూరల్: పుట్టపర్తిలోని జెండా వేపమాను సచివాలయం వద్ద వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. గత నాలుగున్నరేళ్లుగా ముఖ్య మంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి అందించిన సంక్షేమ ఫలాలను ప్రజలకు వివరించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ తుంగా ఓబులపతి, వైఎస్సార్‌సీపీ పట్టణ కన్వీనర్ రంగారెడ్డి, సచివాలయాల కన్వీనర్ సూర్యాగౌడ్ ,కౌన్సిలర్లు చెరువు భాస్కర్‌రెడ్డి, సాయిగీత, కో-ఆప్షన్ మెంబర్ రఫీ, నాయకులు గోపాల్‌రెడ్డి, సచివాలయ కన్వీనర్లు మోహన్‌రెడ్డి, వసుందర పాల్గొన్నారు.

ముదిగుబ్బ: ముదిగుబ్బ1 సచివాలయంలో సర్పంచ్ లక్ష్మీదేవి అధ్యక్షతన ఆంధ్రప్రదేశ్‌కు జగనే ఎందుకు కావాలంటే కార్యక్రమాన్ని నిర్వహించారు. సచివాలయ ఆవరణంలో జెండాను ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఎంపీడీఓ విజయలక్ష్మి, ఎంపీపీ ఆదినారాయణ, వైస్ ఎంపీపీ వెంగటరెడ్డి, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ సీపీ నారాయణరెడ్డి, మండల ఇన్‌చార్జ్ ఇందుకూరి నారాయణరెడ్డి వైఎస్సార్‌సీపీ నాయకులు వెంకటేశ్వర్‌రెడ్డి, భాస్కర్, చంద్రాయుడు, సేవే నాయక్, లోకేశ్వర్‌రెడ్డి పాల్గొన్నారు.

అమడగూరు: అమడగూరు గ్రామ సచివాలయంలో ఆంధ్రప్రదేశ్‌కు ఎందుకు జగనే కావాలి అనే కార్యక్రమాన్ని నిర్వహించారు. సచివాలయంలో పంచాయతీ వ్యాప్తంగా ఉన్న గ్రామాలకు గత నాలుగున్నరేళ్లుగా అమలైన పథకాలు, నిధులు, లబ్ధిదారుల వివరాలను తెలియజేస్తూ బోర్డును ప్రారంభించారు. కార్యక్రమంలో ఎంపీపీ ప్రసాద్‌రెడ్డి, కన్వీనర్ సూర్యనారాయణరెడ్డి, జెడ్పీటీసీ భర్త శివశంకర్‌రెడ్డి, కో ఆప్షన్ సభ్యుడు ఖాజాపీర్, ఎంపీటీసీ పెద్దప్పయ్య, ఈఓఆర్డీ నసీమా, కార్యదర్శి చంద్ర, హరినాథరెడ్డి, నరసింహారెడ్డి, దొడ్డెప్ప, తదితరులు పాల్గొన్నారు.

ధర్మవరం రూరల్: మండల పరిధిలోని పోతులనాగేపల్లి సచివాలయంలో గురురవారం సర్పంచ్ మౌనికా రెడ్డి అధ్యక్షతన వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమం చేపట్టారు. కార్యక్రమంలో ఈఓఆర్డీ మమతాదేవి, సీసీ కొత్తకోట సర్పంచ్ విష్ణువర్ధన్‌రెడ్డి, ఎంపీటీసీ రమాదేవి, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ నులక రామయ్య, వైస్ ఎంపీపీ పాటిల్ చిన్నక్రిష్టారెడ్డి, మండల సచివాలయాల కన్వీనర్ పోతుకుంట శ్రీనివాసరెడ్డి, నాయకులు వెంకట్రామిరెడ్డి, పోతిరెడ్డి, నర్సిరెడ్డి, శివారెడ్డి, కనంపల్లి రవీంద్రారెడ్డి పాల్గొన్నారు.

కొత్తచెరువు: స్థానిక పంచాయతీ కార్యాలయ ఆవరణలో సచివాలయ ఉద్యోగులతో సమావేశం నిర్వహించారు. ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాల వివరిస్తూ బోర్డులను ఆవిష్కరించారు. కార్యక్రమంలో మండల కన్వీనర్ నారేపల్లి జగన్మోహన్ రెడ్డి, సర్పంచ్ రాధ, నాయకులు రెడ్డప్ప రెడ్డి, నాగరాజు, ట్రేడ్ యూనియన్ జిల్లా అధ్యక్షుడు అంగడి సోమశేఖర రెడ్డి, టౌన్ కన్వీనర భాస్కర, జిల్లా వక్ఫ్‌బోర్డు ఉపాధ్యక్షుడు షాన్‌షేట్, ఉపసర్పంచ్ యుగంధర్, నాయకులు పెయింటర్ కేశవ, వాల్మీకి శంకర, ఆవుల అశోక్, సుబ్బారావు, ప్రభావతమ్మ పాల్గొన్నారు.

ఓడీచెరువు: రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమ పాలన కొనసాగాలంటే మళ్లీ జగన్‌ను ముఖ్యమంత్రిగా చేసుకోవాలని మార్కెట్ యార్డ్ చైర్మన్ శ్రీనివాసరెడ్డి పేర్కొన్నారు. అల్లాపల్లి పంచాయతీలో వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమాన్ని సర్పంచ్ వెంకటరమణ అధ్యక్షతన నిర్వహించారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ కుర్లి దామోదర్ రెడ్డి, ఎంపీపీ తుమ్మల పర్వీన్ భాను, మండల కన్వీనర్ రాజునాయుడు, రాష్ట్ర మైనారిటీ కార్యదర్శి షామీర్ భాషా, మండల అగ్రి అడ్వైజరీ బోర్డు చైర్మన్ లక్ష్మీ రెడ్డి, నాయకులు హనుమంతరెడ్డి, చంద్రమోహన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నల్లమాడ: వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమాన్ని మండలంలో ప్రతిష్టాత్మకంగా నిర్వహించాలని అధికారులు, నాయకులు సూచించారు. స్థానిక సచివాలయం-1లో గురువారం వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమం జరిగింది. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ కే. సూర్యనారాయణ, రాష్ట్ర సంయుక్త కార్యదర్శి టీడీ కేశవరెడ్డి, బీసీ సెల్ జిల్లా అధ్యక్షుడు పొరకల రమణ, సహకార సంఘం అధ్యక్షుడు ఏ.గంగిరెడ్డి, మండల వ్యవసాయ సలహా బోర్డు చైర్మెన్ రఘునాథరెడ్డి, మాజీ కన్వీనర్ పొరకల రామాంజనేయులు, మహిళా నాయకురాలు మోదీనమ్మ, యూత్ విభాగం మండల అధ్యక్షుడు కోనపల్లి నరసింహారెడ్డి, సచివాలయ కన్వీనర్ షంషీర్, ఏఎస్ చంద్రశేఖర్‌రెడ్డి పాల్గొన్నారు.



పుట్టపర్తిలోని వేపమాను సచివాలయం వద్ద పథకాల బోర్డును ఆవిష్కరిస్తున్న దృశ్యం



బత్తలపల్లిలో పథకాల కరపత్రాలను అందజేస్తున్న ప్రజాప్రతినిధులు, నాయకులు



ధర్మవరం అర్బన్: మాట్లాడుతున్న మున్సిపల్ చైర్‌పర్సన్ కాచర్ల లక్ష్మి



ధర్మవరం మండలం పోతులనాగేపల్లి గ్రామంలో..



ముదిగుబ్బలో జెండాను ఎగురవేస్తున్న ప్రజా ప్రతినిధులు

రూ.22.14 కోట్లతో అభివృద్ధి

పుట్టపర్తి అర్బన్: పుట్టపర్తి మండలం జగరాజుపల్లి గ్రామంలో ప్రభుత్వం వచ్చినప్పటి నుంచి ఈ నాలుగున్నరేళ్లలో రూ.22.14 కోట్లతో అభివృద్ధి చేసినట్లు ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్‌రెడ్డి పేర్కొన్నారు. గురువారం జగరాజుపల్లిలో వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఇందులో గ్రామ ప్రజలకు చేకూరిన లబ్ధికి సంబంధించిన బోర్డు ఏర్పాటు చేశారు. నేరుగా లబ్ధిదారులకు బటన్ నొక్కి అందజేసిన లబ్ధి రూ.15.31 కోట్లు కాగా పరోక్షంగా ప్రయోజనాల కింద ఇంటి స్థలాలు, జగనన్న తోడు, గోరుముద్ద, వైఎస్సార్ సంపూర్ణ పోషణ, కంటి వెలుగు, ఇంటింటికీ రేషన్, ట్యాబ్‌లు అందజేత వంటి పథకాలకు రూ.6.82 కోట్లు కలిపి మొత్తం రూ.22,14,26,010 లబ్ధి చేకూరినట్లు చెప్పారు. గ్రామాన్ని అభివృద్ధి చేయడంతో గ్రామస్తులు ఆనందంగా ఉన్నారని ఎంపీపీ ఏవి రమణారెడ్డి, జెడ్పీటీసీ సభ్యురాలు లక్ష్మీనరసమ్మ ,సర్పంచ్ లక్ష్మీనరసమ్మ పేర్కొన్నారు. అనంతరం గ్రామంలో వైఎస్సార్‌సీపీ జెండాను ఆవిష్కరించారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ రంగన్న, డీసీసీబీ డైరెక్టర్ ఈశ్వరరెడ్డి, మండల కన్వీనర్ నరసారెడ్డి, జేసీఎస్ కన్వీనర్ మల్లిఖార్జున, మాజీ సర్పంచ్ సూర్యనారాయణరెడ్డి, నాయకులు మల్లిరెడ్డి, సురేంద్రరెడ్డి పాల్గొన్నారు.

సచివాలయాలతో సత్వర సేవలు



నూతన సచివాలయ భవనాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే సిద్దారెడ్డి

ఎన్పీకుంట: గ్రామ సచివాలయ వ్యవస్థతో గ్రామీణ ప్రాంత ప్రజలకు ప్రభుత్వ పరిపాలన మరింత చేరువైందని ఎమ్మెల్యే డాక్టర్ పీవీ సిద్దారెడ్డి అన్నారు. గురువారం మండల పరిధిలోని వెలిచలమలలో రూ.40 లక్షల ఉపాధిహామీ నిధులతో నిర్మించిన నూతన సచివాలయ భవనాన్ని ప్రారంభించారు. తొలుత గ్రామానికి విచ్చేసిన ఎమ్మెల్యేకు గ్రామస్తులు, పార్టీ నాయకులు పూలమాలలు వేసి సత్కరించారు. మహిళలు హారతులు పట్టి ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే.. సచివాలయంలో నిర్మించిన వివిధ గదులను పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. గ్రామ సచివాలయాల ద్వారా 34 శాఖలకు సంబంధించిన 500 లకు పైగా సేవలు అందుతాయని తెలిపారు. ప్రజలకు ఎప్పుడు ఎలాంటి సమస్య ఎదురైనా నేరుగా గ్రామ సచివాలయాల్లో సమస్యలు పరిష్కారం అవుతాయన్నారు. గత టీడీపీ పాలనలో అర్హులైనప్పటికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలను పొందాలంటే అధికారులు, నాయకులు, జన్మభూమి కమిటీల చుట్టూ తిరగడమే కాకుండా లంచం ఇవ్వనిదే ఏ పని జరిగేది కాదన్నారు. అర్హులకు పథకాలు అందించేందుకు సచివాలయ వ్యవస్థను ప్రభుత్వం ప్రవేశపెట్టడం జరిగిందన్నారు. అనంతరం సచివాలయ నిర్మాణ పనులను సకాలంలో పూర్తిచేసిన నిర్మాణ సహాయకుడు ఈశ్వర్‌రెడ్డిని సత్కరించారు. అలాగే సర్పంచ్ జమున, ఎంపీడీఓ, సచివాలయ సిబ్బంది ఎమ్మెల్యేను దుశ్శాలువాతో సన్మానించారు. అనంతరం వెలిచలమల గ్రామానికి చెందిన వైఎస్సార్‌సీపీ నాయకుడు అల్లాబక్షును పరామర్శించారు. కార్యక్రమంలో ఎంపీపీ ఈటి రాము, మండల కన్వీనర్, ఎంపీటీసీ సభ్యుడు రంగారెడ్డి, సర్పంచ్ జమున, ఎంపీడీఓ ఆదినారాయణ, ఈఓఆర్డీ మనోహర్, 2వ వైస్ ఎంపీపీ సంపూర్ణ, ఎంపీటీసీ తిమ్మారెడ్డి, రిటైర్డ్ ప్రిన్సిపాల్ రామచంద్రారెడ్డి, సర్పంచ్ వెంకటేశ్, యూత్ కన్వీనర్ వేణుగోపాల్ యాదవ్, బీసీ సెల్ కన్వీనర్ ఆదెప్ప నాయుడు, గ్రామ కన్వీనర్లు వెంకటేశ్వర్లు, సాంబ, వాటర్‌షెడ్ చైర్మన్ ఓబుళరెడ్డి, మాజీ మార్కెట్‌యార్డ్ చైర్మన్ రాఘవయ్య, నాయకులు గోవిందునాయక్, ఈశ్వర్‌నాయక్, గంగిరెడ్డి, గోపాల్, నారాయణ, లక్ష్మీరెడ్డి, అంజి, తిరుమల నాయుడు, శ్రీరాములు, రామచంద్ర పాల్గొన్నారు.

రూ.54,376 రికవరీకి ఆదేశాలు



తాడిమర్రిలో ప్రజా వేదిక నిర్వహిస్తున్న అధికారులు

ధర్మవరం రూరల్: మండలంలో గత ఆర్థిక సంవత్సరంలో ఉపాధిహామీ పథకం ద్వారా చేపట్టిన పనులకు రూ.10,34,76,318 ఖర్చు చేసినట్లు జిల్లా విజిలెన్స్ అధికారి రమణారెడ్డి తెలిపారు. గురువారం స్థానిక మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో ఉపాధి పనులపై ప్రజా వేదిక నిర్వహించారు. ఈ సందర్భంగా తనిఖీ బృందం సభ్యులు పంచాయతీల వారీగా చేపట్టిన పనులు, ఖర్చు వివరాలను వెల్లడించారు. ఆయా పంచాయతీల్లో రూ.39,818 అవినీతి జరిగినట్లు తనిఖీ బృందం సభ్యులు తేల్చారు. ఈ నిధులను రికవరి చేయాలని ప్రిసైడింగ్ అధికారి ఆదేశించారు. కార్యక్రమంలో ప్రిసైడింగ్ అధికారి శివ శంకర్, ఆడిట్ ఎస్ఆర్‌పీ కాంతయ్య, డీఆర్‌డీఏ పెన్షన్ ఏపీఓ శివమ్మ, ఎంపీడీఓ సౌజన్య కుమారి, ఏపీఓ అనిల్‌కుమార్ రెడ్డి పాల్గొన్నారు.

తాడిమర్రి: స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో గురువారం ఉపాధిహామీ పనులపై ప్రజా వేదిక నిర్వహించారు. మండలంలోని 14 గ్రామ పంచాయతీల్లో 2022 ఏప్రిల్ 1 నుంచి 2023 మార్చి 31 వరకూ వివిధ పనులకు రూ.5,25,70,237 ఖర్చు చేసినట్లు అధికారులు తెలిపారు. ఎస్ఆర్‌పీ కాంతయ్య ఆధ్వర్యంలో డీఆర్పీలు సామాజిక తనిఖీల్లో నమోదు చేసుకున్న విషయాలను వెల్లడించారు. ఈ సందర్భంగా వారు 14 గ్రామ పంచాయితీల్లో పనుల్లో పక్కదారి పట్టిన రూ.54,376లను క్షేత్ర సహాయకుల నుంచి అధికారులు రికవరీ చేయించారు. డ్వామా పీడీ రామాంజనేయులు, జిల్లా విజిలెన్స్ అధికారి రమణారెడ్డి, అసిస్టెంట్ విజిలెన్స్ అధికారి రాజ్‌కుమార్, ఎంపీడీఓ విజయలక్ష్మి, ఏపీఓ సంజీవరెడ్డి, ఈసీ అశోక్ కుమార్ రెడ్డి పాల్గొన్నారు.

రస్తా విషయంలో ఘర్షణ

నల్లమాడ: కురుమాల ఎస్సీ కాలనీలో గురువారం ఇంటి ముందు రస్తా విషయంలో చోటు చేసుకున్న ఘర్షణలో వీఆర్‌ఏ ప్రసాద్ తీవ్రంగా గాయపడ్డారు. ప్రత్యర్థుల దాడిలో అతడి కుడికాలు విరగడంతో కుటుంబ సభ్యులు ముందుగా నల్లమాడలోని సీహెచ్‌సీకి, అనంతరం మెరుగైన వైద్యం కోసం కదిరి ఏరియా ఆస్పత్రికి తరలించారు. సమాచారం అందుకున్న సీఐ రాజేంద్ర ప్రసాద్ యాదవ్ గ్రామానికి వెళ్లి విచారించినట్లు తెలిసింది. ఘర్షణకు సంబంధించి తమకు ఎలాంటి ఫిర్యాదు అందలేదని, కదిరి ఆస్పత్రి నుంచి రిపోర్టు అందాక తదుపరి చర్యలు తీసుకుంటామని పోలీసులు తెలిపారు.

మార్కెట్ వేలం ద్వారా రూ.45 వేల లబ్ధి

కనగానపల్లి: మండలంలోని మామిళ్లపల్లిలో నిర్వహించనున్న వారపు సంతలో వేలం పాట ద్వారా రూ.44,500 ఆదాయం సమకూరినట్లు పంచాయతీ కార్యదర్శి వెంకటరాముడు తెలిపారు. గురువారం స్థానిక పంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ ఓబిరెడ్డి అధ్యక్షతన మార్కెట్ వేలం నిర్వహించారు. ఈ వేలం పాటలో సి. సుబ్బారెడ్డి సంత నిర్వహణ హక్కులు దక్కించుకున్నారు.

పరామర్శ..

కొత్తచెరువు: మండల పరిధిలోని పాతదేవరపల్లికి చెందిన కురుబ గంగాద్రి బుధవారం ప్రమాదవశాత్తూ పిడుగుపాటుకు గురై మృతి చెందాడు. విషయం తెలుసుకున్న జిల్లా కురుబ సంఘం నాయకులు గురువారం బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. ప్రభుత్వం నుంచి సాయం అందేలా చూస్తామన్నారు. కార్యక్రమంలో శ్రీసత్యసాయి జిల్లా కురుబ సంఘం అధ్యక్షుడు మల్లికార్జున, రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎజ్జె చెన్నప్ప, ప్రధాన కార్యదర్శి అంగడి ప్రభాకర్, జిల్లా ఉపాధ్యక్షుడు ఈశ్వర్, పెద్దన్న, తదితరులు పాల్గొన్నారు.

మట్కా బీటర్ల అరెస్టు

తాడిమర్రి: మండలంలోని చిల్లవారిపల్లి గ్రామంలో గురువారం ఇద్దరు మట్కా బీటర్లను పోలీసులు అరెస్టు చేశారు. మట్కా రాస్తున్నారన్న పక్కా సమాచారంతో ఎస్ఐ నాగస్వామి సిబ్బందితో కలసి గ్రామంలో దాడి చేశారు. పెద్ద ఓబిలేసు, చిన్న ఓబిలేసులను అదుపులోకి తీసుకుని సోదాలు నిర్వహించారు. వారి వద్ద మట్కా పట్టీలు లభించాయి. మట్కా పట్టీలు, రూ.12,850 నగదు స్వాధీనం చేసుకున్నారు. నిందితులను తాడిమర్రి పోలీసుస్టేషన్ తరలించారు. దాడిలో హెడ్ కానిస్టేబుళ్లు చంద్రశేఖర్‌రెడ్డి, సత్యనారాయణ, కానిస్టేబుళ్లు రమేష్, రాజ్‌కుమార్ పాల్గొన్నారు.

మెరుగైన వైద్య సేవలే లక్ష్యం

పుట్టపర్తి రూరల్: మెరుగైన వైద్య సేవలే లక్ష్యంగా ప్రభుత్వం కృషి చేస్తోందని పుట్టపర్తి మున్సిపల్ చైర్మన్ తుంగా ఓబులపతి పేర్కొన్నారు. గురువారం పుట్టపర్తి నగర పంచాయతీ పరిధిలోని నాలుగో సచివాలయం పరిధిలోని చిత్రావతి రోడ్డు, శివాలయం వీధిలోని ఎంపీపీ స్కూల్‌లో వైద్య శిబిరాలు నిర్వహించారు. ఓపీ, పలువురికి కంటి పరీక్షలు చేసి, కళ్లద్దాలు అందజేశారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ తిప్పన్న, మున్సిపాలిటీ సచివాలయాల కన్వీనర్ సూర్యాగౌడ్, కౌన్సిలర్ సాయిగీత, టౌన్ కన్వీనర్ రంగారెడ్డి, నాయకులు నారాయణ రెడ్డి, భాస్కర్‌రెడ్డి, సువర్ణ, మోహన్‌రెడ్డి, గోపాల్‌రెడ్డి, డాక్టర్ ఫణీంద్ర సాయి పాల్గొన్నారు.

సంక్షిప్త సమాచారం

నాటుసారా స్థావరాలపై దాడి

గాండ్లపెంట: మండల పరిధిలోని తుమ్మలబైలుతండా గ్రామ శివారులోని నాటుసారా తయారీ స్థావరాలపై ఎస్ఐ వెంకటనారాయణ, సిబ్బంది గురువారం దాడి చేశారు. ఈ దాడుల్లో 60 లీటర్ల నాటుసారా ఊటను ధ్వంసం చేశారు. 6 లీటర్ల నాటుసారాను స్వాధీనం చేసుకున్నట్లు ఎస్ఐ తెలిపారు. పోలీసుల రాకను గమనించిన నాటుసారా తయారీదారులు నర్సేనాయక్, గోపాల్‌నాయక్ పారిపోయినట్లు పేర్కొన్నారు. దాడుల్లో హెచ్‌సీ రామయ్య, సిబ్బంది శ్రీనివాసులు, గురుప్రసాద్ రెడ్డి పాల్గొన్నారు.

ఘనంగా విగ్రహ ప్రతిష్ట



ఎమ్మెల్యే ప్రకాష్ రెడ్డిని సన్మానిస్తున్న ఆలయ కమిటీ సభ్యులు

చెన్నేకొత్తపల్లి: మండలంలోని దామాజిపల్లిలో నూతనంగా నిర్మించిన రామాలయంలో సీతారాముల విగ్రహ ప్రతిష్ఠను గురువారం నిర్వహించారు. తెల్లవారుజామున 4 గంటలకు వేద పండితులతో ప్రత్యేక హోమాలు, పూజలు నిర్వహించి, స్వామి విగ్రహాలు ప్రతిష్టించారు. పూజల్లో ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి పాల్గొన్నారు. ఆలయ కమిటీ సభ్యులు ఆయన్ను సన్మానించారు. అనంతరం పెద్ద ఎత్తున అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

విష్ణు సహస్రనామ పారాయణం

కదిరి టౌన్: ఖాద్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో ధర్మ ప్రచార వారోత్సవాల్లో భాగంగా ఆరవ రోజు గురువారం రాత్రి వాసవి విష్ణు సహస్రనామ బృందం కదిరి ఆధ్వర్యంలో విష్ణు సహస్రనామ పారాయణం నిర్వహించారు. లలిత సహస్రనామము భక్తిగీతాలు ఆలపించారు. కార్యక్రమంలో ఆలయ చైర్మన్ గోపాలకృష్ణ, ఈఓ వి.శ్రీనివాసరెడ్డి , పాలక మండలి సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

రూ.4 లక్షల విలువైన టపాసులు స్వాధీనం

కదిరి టౌన్: పట్టణంలోని హిందూపురం రోడ్డుకు చెందిన ఎస్.సందీప్ అక్రమంగా ఇంట్లో నిల్వ ఉంచిన రూ.4 లక్షల విలువైన వివిధ రకాల టపాసులు స్వాధీనం చేసుకున్నట్లు పట్టణ సీఐ నారాయణరెడ్డి తెలిపారు. పోలీసులకు రాబడిన సమాచారం మేరకు పట్టణ ఎస్ఐ బాబ్ జాన్ సిబ్బందితో కలసి సందీప్ ఇంట్లో గురువారం సోదా చేశారు. అక్రమంగా నిల్వ ఉంచిన సుమారు 2,200 కేజీల బాణాసంచాను స్వాధీనం చేసుకున్నారు. సందీప్‌ను అరెస్ట్ చేసి కేసు నమోదు చేసినట్లు తెలిపారు. వీరికి ఎలాంటి అనుమతులు లేకుండా అన్నమయ్య జిల్లా చిన్న మండెముకు చెందిన గణేష్ టపాసులు సరఫరా చేస్తున్నట్లు తెలిసింది. వీరిని కూడా అరెస్ట్ చేస్తామని ఎస్ఐ పేర్కొన్నారు.

తకనల్లులో భారీ వర్షం

తనకల్లు: మండల వ్యాప్తంగా గురువారం తెల్లవారుజామున భారీ వర్షం కురిసింది. దాదాపు 150 ఎకరాల్లో సాగు చేసిన వరి నేలకొరిగిందని రైతులు తెలిపారు. వారం, పది రోజుల్లో పంట చేతికి వస్తుందనగా వర్షానికి దెబ్బతిన్నట్లు ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు.

బీమా పరిహారం అందజేత

పుట్టపర్తి: బుక్కపట్నం మండలంలోని మారాల సంఘం సభ్యుడు సుధాకర్ గుప్తా ఈ ఏడాది ఫిబ్రవరిలో ప్రమాదవశాత్తూ మృతి చెందాడు. జనతా ఇన్సూరెన్స్ కింద రూ.2 లక్షల చెక్కును గురువారం మృతుడి భార్య కమలమ్మకు అందజేశారు. కార్యక్రమంలో మారాల సంఘం చైర్మన్ వెంకటరమణా రెడ్డి, ఎంపీపీ శ్రీధర్‌రెడ్డి, అగ్రీ బోర్డు చైర్మన్ వెంకటచౌదరి, సిబ్బంది ప్రతాప్, శేఖర్, శ్రీకాంత్, తదితరులు పాల్గొన్నారు.

సిలిండర్ల పంపిణీ

కొత్తచెరువు: ప్రధానమంత్రి ఉజ్వల యోజన పథకాన్ని వినియోగించుకోవాలని జిల్లా అగ్నిమాపక అధికారి నాగరాజునాయక్, తహసీల్దార్ రామాంజినేయ రెడ్డి సూచించారు. గురువారం స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో ప్రశాంతి గ్యాస్ ఏజెన్సీ ఆధ్వర్యంలో లబ్ధిదారులతో సమావేశం నిర్వహించారు. ప్రధానమంత్రి ఉజ్వల యోజన కింద 150 సిలిండర్లను ఉచితంగా పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎస్ఐ సురేష్‌బాబు, ప్రశాంతి గ్యాస్ ఏజెన్సీ నిర్వాహకులు పి.వి.సూర్యనారాయణ, రాజీవ్, డిప్యూటీ తహసీల్దార్ స్వాతి, మండల కన్వీనర్ నారేపల్లి జగన్మోహన్‌రెడ్డి, సురేష్ పాల్గొన్నారు.

రాష్ట్ర స్థాయి క్రీడా పోటీలకు ఎంపిక

కదిరి అర్బన్: మున్సిపల్ పరిధిలోని బ్లూమూన్ పాఠశాలలో 9వ తరగతి చదువుతున్న దేదీప్ రాయల్ అనే విద్యార్థి అండర్-17 బాలుర రాష్ట్రస్థాయి క్రికెట్ పోటీలకు ఎంపికైనట్లు పాఠశాల చైర్మన్ శివశంకర్ గురువారం ఓ ప్రకటనలో తెలిపారు. స్కూల్‌గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో ఇటీవల అనంతపురంలోని ఆర్డీటీ స్టేడియంలో నిర్వహించిన అండర్-17 బాలుర క్రికెట్ సెలక్షన్స్‌లో ఉత్తమ ప్రతిభ కనబరిచాడన్నారు. ఉమ్మడి అనంతపురం జిల్లా జట్టులో స్థానం దక్కించుకున్నట్లు తెలిపారు. డిసెంబర్‌లో మచిలీపట్నంలో జరిగే రాష్ట్ర స్థాయి క్రికెట్ పోటీల్లో పాల్గొంటారని పేర్కొన్నారు. పాఠశాల హెడ్‌మాస్టర్ సురేంద్ర, ఇన్‌చార్జ్ మాధవరెడ్డి సంతోషం వ్యక్తం చేశారు.

తలుపుల: మండలంలోని ఓబులరెడ్డిపల్లి జెడ్పీ హైస్కూల్ విద్యార్థులు రాష్ట్ర స్థాయి క్రీడా పోటీలకు ఎంపికైనట్లు ప్రధానోపాధ్యాయురాలు స్వర్ణలత, పీఈటీ జయలక్ష్మి గురువారం తెలిపారు. బుధవారం ఆర్డీటీ స్టేడియంలో జరిగిన అండర్-14 సాఫ్ట్ బాల్, బేస్ బాల్ పోటీల్లో సత్తా చాటారన్నారు. సాఫ్ట్ బాల్ పోటీల్లో భవ్యసాయి రెడ్డి, మేరిగ్లోరి, బేస్ బాల్ పోటీల్లో హేమలత, చైతన్య ఎంపికైనట్లు పేర్కొన్నారు.

పుట్టపర్తి రూరల్ ఎస్ఐగా కృష్ణమూర్తి

పుట్టపర్తి అర్బన్: పుట్టపర్తి రూరల్ ఎస్ఐగా కృష్ణమూర్తి గురువారం బాధ్యతలు స్వీకరించారు. ఈయన కుందుర్పి మండలం నుంచి బదిలీపై వచ్చారు. పుట్టపర్తి రూరల్ ఎస్ఐగా పని చేస్తున్న దాదాపీర్‌ను వీఆర్‌కు పంపారు.